




వైసిపి నేతల మాట.. 'కోటంరెడ్డి' నోట..!

వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి. సంక్షేమం పేరుతో నగదు బదిలీ చేస్తున్నా ప్రజలకు కనీస వసతులు తీర్చేందుకు అవసరమైన నిధులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. చిన్నపాటి బిల్లులు రావాలన్నా ఆర్థిక శాఖ కార్యదర్శి చుట్టూ తిరగాల్సిన పని. ఇదేదో ఈ రోజు సమస్యకాదు. మూడేళ్ల నుంచి ఇదే పరిస్థితి వైసిపి ఎంఎల్‌ఎలు, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధుల ప్రభుత్వంపై మాట్లాడడం లేదు. శుక్రవారం నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరోసారి చర్చకు వచ్చింది. ఇదే విషయాన్ని ప్రతిపక్షపార్టీలు పెద్దగా చర్చకు తీసుకువస్తున్నాయి. ఎన్నికల్లో గెలిచిన ఏ ఒక్క ప్రజా ప్రతినిధి తాను ఆ హోదా అనుభవించడం లేదని వైసిపి నేతలంటున్నారు. కేవలం పదవి తప్ప, వనరులు ఏమీ లేవని కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిలామని ఆవేదన చెందుతున్నారు.

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి దర్పణం
- చిన్నపనులకు ముందుకు రాని కాంట్రాక్టర్లు
- జిల్లా అంతటా ఎంఎల్‌ఎల పరిస్థితి ఇదే

ప్రజాశక్తి-ప్రతినిధి నెల్లూరు

వైసిపిలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాటలు పేలుతున్నాయి. ఆయన చెప్పిన మాటల్లో తప్పు పట్టకపోయినా అందరి పరిస్థితి ఇదేనంటూ మాట్లాడుతున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చి మూడేళ్ల గడిచింది. జిల్లాలో చెప్పుకోదగ్గ అభివృద్ధి మాత్రం జరగలేదు. అనిల్‌కు మార్‌యాదవ్ మంత్రి ఉన్న సమయంలో నగరంలో చిన్న చిన్న పనులు తప్ప పెద్దగా అభివృద్ధి కనిపించలేదు. టిడిపి అధికారంలో ఉన్న సమయంలో జిల్లాలోనూ, నగరంలో పెద్దఎత్తున రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, వంటిసదుపాయాలు కల్పించారు. నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరు నగరం నుంచి పోటీ చేయాలనే ఉద్దేశంతో రూ.5,600 కోట్లు ఖర్చుపెట్టారు. నగరంలో సుమారు 650 కిలో మీటర్లు సిమెంట్‌రోడ్డు, 600 కిలో మీటర్లు భూగర్భ డ్రెయినేజీ, మంచినీరు నిర్మాణం చేశారు. ఇందుకు సంబందించిన నిధులు వైసిపి అధికారంలోకి వచ్చాక చెల్లించలేదు. కాంట్రాక్టర్లు అనేక మంది అప్పుల పాలైపోయారు. కొందరు కోర్టును ఆశ్రయించారు. వైసిపి అధికారంలోకి వచ్చాక అక్కడక్కడా కొంత పనులు చేసినా బిల్లులు మాత్రం రాలేదు. నెల్లూరు నగరంలో చిన్నపాటి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకురావడం లేదు. ఎంఎల్‌ఎలు ప్రత్యేక చొరవ తీసుకొని కాంట్రాక్టర్ల వద్ద పనులు చేయించినా బిల్లులు ఇవ్వడానికి అధికారులు ముందుకురావడం లేదు. అందుకు బడ్జెట్ లేకపోవడమేనని అధికారులు చెబుతున్నారు. కొన్ని శాఖల్లో కాగితాలకు డబ్బులు లేవంటే అతిశయోక్తికాదు. కలెక్టర్ స్థాయిలోనూ నిధులు కొరత వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో నెల్లూరు నగరంతోపాటు, ఎక్కడా కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకురావడం లేదు. నెల్లూరు రూరల్



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎంఎల్‌ఎ

నియోజకవర్గంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన సొంత నిధులతో అక్కక్కడా ఎక్కువ మంది ప్రజలకు ఉపయోగం జరిగే ప్రాంతాల్లో ఖర్చుచేశారు. తన నియోజకవర్గానికి ముఖ్యమంత్రితో మాట్లాడి రూ. 15 కోట్లు మంజూరు చేయించుకున్నారు. నిధులు ఇవ్వడానికి ఆర్థికశాఖ ముందుకురావడం లేదు. ఇక్కడ జెసిగా పనిచేసి వెళ్లిన ఎస్‌ఎస్ రావత్‌కు శ్రీధర్‌రెడ్డి తెలిసే ఉంటుంది. అయినప్పటికీ నిధులు ఇవ్వడంలో చొరవచూపకపోవడం, కనీస మర్యాద చూపకపోవడంతో ఆయన ఆగ్రహానికి కారణమని తెలుస్తోంది. ఇక్కడ రావత్ ఇచ్చే గౌరవం కన్నా నిధులే ప్రధానాంశంగా ఉంది. ఈ విషయాన్నే కోటంరెడ్డి బహిరంగంగా మాట్లాడంతో ఇప్పుడు రాష్ట్రవ్యాపితంగా చర్చగా మారింది. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితికి ఇది అద్దంపట్టేలా కనిపిస్తోంది. ఎంఎల్‌ఎలకే దిక్కులేకపోతే, ఇక ఎంపిపి, కార్పొరేటర్లు, ఇతర శాఖల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇది కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పరిస్థితే కాదు. జిల్లాలోని అందరూ ఎంఎల్‌ఎలు ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడం, కొత్త పనులకు మంజూరు లేకపోవడం, ఒక వేళ చేసినా పనులు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు. కేవలం ఎంఎల్‌ఎలు ప్రత్యేక శ్రద్ధతో ఏదైనా పనులు మంజూరు చేసుకుంటే అవి మాత్రమే సాగుతున్నాయి. కోటంరెడ్డి మాట్లాడిన మాటలకు ఆపార్టీ నేతలు, కార్యకర్తలు ఖుషిగా కనిపిస్తున్నారు. తాము ఇన్ని రోజులు ఎదుర్కొంటున్న సమస్యలను మాట్లాడడం ద్వార ముఖ్యమంత్రి,పార్టీ అధిష్టానం దృష్టికి విషయం వెళ్లి న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. ఇదే సమయంలో ఐఎఎస్ అధికారుల సైతం కొంత అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం వద్ద నిధులు లేకపోతే , తాము ఎలా ఇవ్వగమని, కోటంరెడ్డి విజయవాడలోనే అడిగితే న్యాయం జరుగుతుంది తప్ప ఇక్కడ మీటింగ్‌లో మాట్లాడడం వల్ల ఉపయోగం ఉందని పెదవి విప్పుతున్నారు. ప్రభుత్వానితో తేల్చు కోవాల్సిన విషయాన్ని అధికారులు ఏం చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. టిడిపి విషయాన్ని సీరియస్‌గా ప్రస్తావిస్తుంది. అధికారపార్టీ పని అయిపోయిందని ఈ సంఘటన తెలియజేస్తుందని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ విమర్శించారు. శ్రీధర్‌రెడ్డి ప్రస్తావించిన అంశాలు, ఎంత వరకు వెళతాయి. ఏం జరుగుతుందో చూడాలి.

'జెన్కో' టెండర్ల రద్దు కోరుతూ
ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక
ఎపి జెన్కో జెఎసి పరిరక్షణ కమిటీ



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

జెన్కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా టెండర్లను రద్దు చేయాలని కోరుతూ ఉద్యమించేందుకు భవిష్యత్ కార్యా చరణ చేపట్టాలని ఎపి జెన్కో జెఎసి పరిరక్షణ కమిటీ తీర్మానించింది. శనివారం నగరంలోని సిపిఐ కార్యాలయంలో ఎపి జెన్కో జెఎసి పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ ఈ సమావేశం సిఐటియుజిల్లా అధ్యక్షులు టివి వి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జెన్కోలో విధుల నుంచి తొలగించిన ఉద్యోగి రవిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెన్కో పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం. మోహన్ రావు,సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఏఐఎఫ్టియు న్యూ నాయకులు పి. యానాదయ్య ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కే. రాంబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ ,పి ప్రసాద్ ,ఎపీ జెన్కో జేఏసీ నాయకులు సిహెచ్ ఆదిశేషయ్య, ఏ అనిల్, జి. భాస్కర్ ,సునీల్ ,కే .రవి, పి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంద్రబాబుపై మంత్రి కాకాణి ఫైర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి నెల్లూరు లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చే పాస్ బుక్ లో ముఖ్య మంత్రి ఫొటో ఏంటి, వాలంటీర్ లు వ్యవస్థ దండగ, ధాన్యం కొనుగోలు చేయడం లేదు, సుగర్ ఫ్యాక్టరీ లు గురించి జగన్మోహన్ రెడ్డికి వ్యవసాయం గురించి తెలీదని ఇలా పలు రకాలుగా మాట్లాడాడు....ఈ విషయాల పై మంత్రి కాకాణిగోవర్ధన్‌రెడ్డి స్పందించారు. వ్యవసాయ మోటార్లు, మీటర్లు గురించి మాట్లాడవు..నీ హయాంలో ఉచిత విద్యుత్ ఇవ్వలేమని చెప్పావు.కరెంటు ఛార్జీలు పెంచితే ధర్నా చేస్తున్న ప్రజల పై పోలీసుల తో కాల్పులు జరిపి చంపించిన చరిత్ర చంద్ర బాబుదన్నారు. కరెంటు గురించి మాట్లాడే కనీస నైతికత విలువ చంద్ర బాబుకు లేదన్నారు.సచివాలయం వ్యవస్థ గురించి మాట్లాడిన చంద్రబాబు వాలంటీర్ వ్యవస్థ పెత్తనం ఏంటి అని అన్నారని తెలిపారు. కనీసం ఊహకు అందని వాలంటీర్ వ్యవస్థ స్వచ్ఛందం గా పనిచేస్తుందన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజలందరూ వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఎక్కడా రాజీ పడకుండా నాణ్యమైన వస్తు సేవలు పొందాలని జాయి ంట్ కలెక్టర్ కూర్మనాథ్ పిలుపునిచ్చారు. శనివారం డి ఆర్ డి ఏ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జాతీయ వినియోగదారుల దినోత్సవానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ హాజరై మాట్లాడారు. వస్తువుల నాణ్యత ప్రమాణాలు సూచించిన విధంగా లేకపో యినా, విక్రయదారుడు సమస్యను పరిష్కరించకపోయినా జిల్లా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. వినియోగదారుడు ఎక్కడా నష్టపోకుండా ఫోరం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జింకా రెడ్డి శేఖర్ మాట్లాడుతూ వినియోగదారుల ఫోరం ఏర్పడి జిల్లాలో మూడు దశాబ్దాలు దాటిందని, కేసుల సంఖ్య కూడా బాగా పెరిగిందన్నారు. జిల్లాలో 230 కేసులు పెండింగ్లో ఉన్నా యన్నారు. డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి సాంబ శివారెడ్డి, ఉప విద్యాశాఖ అధికారి హరి ప్రసాద్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శ్రీకర్, డ్రగ్ కంట్రోలర్ మహేష్, ఏ ఎస్ ఓ అంకయ్య, డిసిఐసి ప్రెసిడెంట్ శ్రీనివాసులు, జిల్లా ఫోరం కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, బాల సుధ, సివిల్ సప్లై డీటీలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



స్థానిక సమస్యలు పరిష్కరించాలి : డివైఎఫ్ఐ



ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 21వ డివిజన్ ఎన్‌జిఒ కాలనీ పరిధిలోని విశ్వ సాయి కళాశాల వీధిలో ఖాళీ ప్లాట్ నందు మురుగు సమస్య అధికంగా ఉందని, కార్పోరేషన్ అధికారులు ఈ మురుగును తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాలంటూ స్థానిక డివైఎఫ్ఐ శాఖ డిమాండ్ చేసింది. శనివారం ఆ ప్రాంత సచివాలయ ఎదుట డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డబ్బుగుంట శ్రీనివాసుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డబ్బుగుంట శ్రీనివాసులు మాట్లాడారు. ఈ ప్రాంతంలోని ఖాళీ స్థలంలో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల విషసర్పములు స్థిర నివాసం చేసుకుని, చుట్టుపక్కల ఇండ్లలోకి వస్తున్నందున ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురౌతున్నారన్నారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు.

సచివాలయంలో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ క్రమశిక్షణగా మెలగాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 30/1 శంకరన్ కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళలో సచివాలయ కార్యదర్శులు పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అద్దె భవనంలో ప్రస్తుతం ఉన్న సచివాలయ నిర్వహణ సరిగా లేదని, ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని కమిషనర్ సూచించారు.స్థానిక కార్పొరేటర్ కూకటి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకాదశి నిర్వహణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు :వైకుంఠ ఏకాదశి రోజున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని శాసనసభ్యులు డాక్టర్ పి అనిల్ కుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై నగర శాసనసభ్యులు మునిసిపల్ కమిషనర్ డి హరిత తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ జనవరి 2వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ తల్పగిరి రంగనాయకుల స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిమంది యాత్రికులు వస్తారన్నారు. ధర్మకర్తల మండలి చైర్మన్ ఇలపాక శివకుమార్ ఆచారి, నెల్లూరు ఆర్డీవో ఏ మలోల, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి, డిఎస్పీలు శ్రీనివాసరెడ్డి, సంపత్ సుభాని, దేవస్థానం ఈవో డి వెంకటేశ్వర్లు, తహసిల్దారు నిర్మలానంద బాబా, 50 వ డివిజన్ కార్పొరేటర్ జయలక్ష్మి ఉన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :రైతులు పండిస్తున్న వివిధ పంటల్లో విచక్షణా రహితంగా ఎరువులు, పురుగుమందులు వాడటం వలన 50 నుంచి 60 శాతం వరకు సాగు ఖర్చు పెరుగుతుందని ఆత్మ, జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త కె అన్నపూర్ణ తెలిపారు. మండలంలోని పోకూరు రైతుభరోసా కేంద్రం నందు శనివారం రైతులకు ఆత్మ వారి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వరి, మినుము, శనగ, పొగాకు, మిరప పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఒంగోలు ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త జి రమేష్ మాట్లాడారు. దర్శి ఎఆర్ఎస్ శాస్త్రవేత్త ఎల్ రాజేష్‌చౌదరి మాట్లాడారు. శిక్షణలో కందుకూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎం శేషగిరి, మండల వ్యవసాయాధికారి ఎం హేమంత్‌భరత్ కుమార్, రైతులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ. 8 లక్షలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీ కనిపించింది. భక్తుల నుంచి వివిధ రూపాల్లో రూ. 8,33,401 లక్షలు ఆదాయం వచ్చినట్లు సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం ప్రసాదంతో పాటు మధ్యాహ్నం అన్నదానం జరిగిందన్నారు.

శేషు స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

నెల్లూరు :స్థానిక బుజబుజ నెల్లూరు లోని శేషు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. పశువుల పాకలో బాల యేసు క్రిస్మస్, ట్రీ చర్చి, మేరీ మాత, జోసెఫ్ దేవదూతలు, గొర్రెల కాపర్లు, శాంతా క్లాజ్ అందర్నీ అలరించాయి అదేవిధంగా నత్యాలు శతి గీతాలు నాటికలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ శేషు మాట్లాడుతూ క్రీస్తు కరుణామయుడు అని ప్రేమకు ప్రతిరూపమని పిల్లలందరికీ ఆయన దయ కలగాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



శేషు స్కూల్లో...

తోటపల్లిగూడూరు :మండలంలోని సౌత్ ఆములూరులోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం క్రిస్మస్ సంబరాలుఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో క్రిస్మస్ సంబరాలు విద్యార్థుల కేరింతల, కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. చివరిగా క్రిస్మస్ కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు.

జగనన్న కాలనీ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా అక్కచెరువు పాడులోని జగనన్న కాలనీ లే అవుట్ ను అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ల అలసత్వంతో నిర్మాణ పనులు నిదానంగా జరుగుత ున్నాయని, త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. హౌసింగ్ విభాగం అధికారులు, సచివాల యం కార్యదర్శులు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



ఉపకార వేతనాల కోసం
సమిష్టి పోరాటం
జనవరి 2న భారీ ర్యాలీ



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

మైనారిటీ విద్యార్థుల ఉపకార వేతనాల కోసం అందరం కలిసి సమిష్టి పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజాసంఘాలు తీర్మానం చేశారు. శనివారం నగరంలోని ఇన్సాఫ్ జిల్లా కార్యాలయంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అజీజ్ అధ్యక్షత వహించారు.ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్లు, ఫెలోషిప్లను తీసి వేస్తున్నట్లు ఇటీవల పార్లమెంట్లో మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి స్మృతి ఇరానీ చెప్పడం మైనారిటీ విద్యార్థులను చదువుకు దూరం చేయడమేనన్నారు. ఇటువంటి చర్యను కలిసికట్టుగా అందరూ ఖండించాల్సిన అవసరముందనాన్రు. ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 26వ తేదీన జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్లకు ఆవాజ్ మండల కమిటీల ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేయాలని తీర్మానించారు. జనవరి 2న గాంధీ బొమ్మ నుంచి కలెక్టరేట్ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నాయకులు జియావుల్ హక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు అల్లావుద్దీన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, ఏఐవైఎఫ్ మస్తాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడారు. ఆవాజ్ జిల్లా నాయకులు షేక్ రియాజ్, కాంగ్రెస్ నాయకులు హనీఫ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి. పి నరసింహా, ఇన్సాఫ్ నాయకులు బాబు, ఆవాజ్ నగర నాయకులు షేక ఫయాజ్, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి : కాకాణి



ప్రజాశక్తి -వెంకటాచలం : మత్స్యకార కుటుంబాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందని రా వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మీనోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సర్వేపల్లి రిజర్వాయర్ లో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సర్వేపల్లి రిజర్వాయర్లో 3 లక్షల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఖర్చు చేస్తోందన్నారు.ఆఫ్కాఫ్ ఛైర్మన్ కొండూరు అనిల్ బాబు మాట్లాడారు. మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వర రావు, తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ సుస్మిత, మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య,కోదండరామిరెడ్డి పాల్గొన్నారు.

పొట్లపూడిలో పొలంబడి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని పొట్లపూడిలో శనివారం డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి రైతులకు ఎరువుల వాడకం పై అవగాహన కల్పించారు. మోతదుకు మించి యూరియా వాడరాదని గీతాకుమారి సూచించారు. మోతదును మించి యూరియా వినియోగిస్తే వరి పైరుకు చీడ పీడల బెడద ఎక్కువ అవుతుందని ఆమె తెలిపారు.. రైతులు, గ్రామ సహాయకులు పి. అనూష ఉన్నారు.

ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని పేద ప్రజలందరికీ అత్యాధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా "పట్టణ ఆరోగ్య కేంద్రాల" నిర్మాణం జరుగుతోందని నగర శాసన సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ వెల్లడించారు. స్థానిక 49 వ డివిజను పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో నూతనంగా నగర పాలక సంస్థ నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఎంఎల్ఎ మొక్కను నాటి సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు వందవాసి రాజేశ్వరి, కామాక్షి దేవి, గుంజి లక్ష్మి, వేలూరు మహేష్, కరిముల్లా, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి...

ప్రజాశక్తి -కందుకూరు :గుడ్లూరు మండలంలోని పర కొండపాడు గ్రామంలో టిడిప ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పార్టీ పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రచ్చబండ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివద్ధి పథకాలను, వేరే ఏ ప్రభుత్వం కూడా తీసుకురాలేదన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ఎంతో పాటు పడ్డారని తెలి పారు. రావుల ఆదిశేషయ్య, అల్లం సుమతి, సూరి, మండల నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ ఉమ్మనేని సుబ్బారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్ద సాని కష్ణ, గుత్తా మాలకొండయ్య, పువ్వాడి వేణుగోపాల్ ఉన్నారు.



చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -ఉలవపాడు :ఈ నెల 28వ తేదీన కందుకూరులో జరగనున్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు వేలాదిగా తరలి రావాలని నియోజవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు దివి శివరాం, ఇతర నాయకులతో కలిసి ఉలవపాడు మండలంలో శనివారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లి పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించారు. కందుకూరులో రోడ్ షో, బహిరంగ సభ జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రధానంగా మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇంటూరి

క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడు జీవి యస్ యం ప్రభుత్వ. కళాశాలలోశనివారం ప్రకాశం జిల్లా అండర్-19బాలుర వాలీబాల్ కోచింగ్ క్యాంప్ పూర్తయింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బద్ధిపూడి సర్పంచ్ కూనం అనిల్ కుమార్ రెడ్డి, కె.వి.యస్.ఆర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఈశ్వరమ్మ తరపున ఆయన పాల్గొన్నారు. 12 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. పన్నెండు మంది క్రీడాకారులు ఈనెల26నుండి28 తేదీలో విశాఖపట్నం లో జరుగు పోటీలలో పాల్గొంటారాని పి.డి కె.శంకర్ రావు పేర్కొన్నారు. అనికుమార్ రెడ్డి ని కళాశాల సిబ్బంది సన్మానించారు.

క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా స్థానిక కోటిరెడ్డి గుంటలో నివసిస్తున్న చిన్నారులకు బద్దిపూడి గ్రామము మండల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని తాటితోటి వరలక్ష్మి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలకు క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు : స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా తైక్వాండో కార్యదర్శి ఎస్‌కె.అబ్దుల్ సలాం పర్యవేక్షణలో కందుకూరు బిఆర్ ఆక్సఫర్డ్ విద్యా సంస్థల క్రీడా ప్రాంగణంలో శనివారం జిల్లాస్థాయి తైక్వాండో పోటీలకు క్రీడాకరుల ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొనారని స్కూల్ గేమ్స్ అండర్ 14, 17 కార్యదర్శలు సిహెచ్ సుబ్బారావు, అండర్ 19 ఎం ఆదినారాయణ తెలిపారు. వీరు ఈనెల 26, 27, 28తేదీలలో కడప జిల్లాలోని రైల్వే కోడూరులో అండర్ 19 రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆదినారాయణ తెలిపారు. అండర్ 14, 17 పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28, 29, 30తేదీలలో కర్నూలు జిల్లాలోని ఆళ్లగడ్డ లో పాల్గొంటారని జిల్లా కార్యదర్శి సిహెచ్ సుబ్బారావు తెలిపారు. ముఖ్య అతిథిగా బిఆర్ ఆక్సఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, అతిథులుగా ఆక్సర్డ్ విద్యా సంస్థల డైరెక్టర్ బాల భాస్కర్, పి సుధీర్ చౌదరి, గోనుగుంట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సలావుద్దీన్, ముఖేష్‌కుమార్, అఖిల్, వెంకటప్రసాద్ ,ప్రశాంత్, జమీర్, సలాం, షాహిద్, మసూద్ రెఫ్రిలుగా వ్యవహరించారు.

ఇద్దరు నిందితులు అరెస్టు
16 బైక్‌లు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు

జల్సాలకు అలవాటు పడి రైతుల మోటారు సైకిళ్ల దొంగతనం చేసి తప్పించుకొని తిరుగుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.10 లక్షల విలువ చేసే 16 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రూరల్ డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రూరల్ డిఎస్‌పి పి.వీరాంజనేయరెడ్డి ఈ వివరాలు మీడియాకు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలో మోటారు సైకిళ్ల దొంగతనం చేసి తప్పించుకొని తిరుగుతున్న నిందితులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందం దర్యాప్తులో భాగంగా వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు ,ఇందిరమ్మ కాలనీ అడవి ప్రాంతంలోని జామాయిల్ తోటల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నార్తు ఆములూరు గ్రామానికి చెందిన శ్రీరాం రవిదుర్గా, బ్రాహ్మణ కాక గ్రామానికి చెందిన దేవరకొండ జీవదాసులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టామన్నారు. వారి నుంచి వివిధ బైక్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభను కనపరిచిన రూరల్ సర్కిల్ సిఐ జి గంగాధరరావు, వెంకటాచలం ఎస్ఐ ఎ.అయ్యప్ప, ఐడి పార్టీ సిబ్బంది ఏఎస్ఐ కె. గిరిధరావు, హెడ్ కానిస్టేబుల్ ఎస్‌కె ఖాజాహుస్సేన్, పోలీసు కానిస్టేబుల్ టి.రాము, వెంకటాచలం పోలీసు స్టేషన్ ఏఎస్ఐ పి.శ్రీనాథ్, హెడ్‌కానిస్టేబుల్ జి.శ్రీనివాసులరెడ్డి, పోలీసు కానిస్టేబుల్ ఎస్‌టి లక్ష్మీకాంత్, ఎస్ సుబ్బారావు, డ్రైవర్ బి.మధుసూదన్ రెడ్డిని ఎస్‌పి అభినందించారన్నారు.

పూజకు సన్మానం

ప్రజాశక్తి -కందుకూరు : ద్వాదశ జ్యోతిర్లింగాల సందర్శన సైకిల్ యాత్ర చేస్తున్న పూజకు శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. పొన్నలూరు నుంచి మధ్యాహ్నానికి కాలేజీ ప్రధాన ద్వారం వద్దకు చేరుకున్న పూజను విద్యార్థినుల హర్షద్వానాలతో కరస్పాండెంట్ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. ప్రిన్సిపాల్ సి.హెచ్ రవికుమార్, అకెడమిక్ ఇన్‌ఛార్జి ఎస్.ఎం మీరావలి పర్యవేక్షణలో తమ రూమ్ వద్దకు విచ్చేసిన పూజ బందాన్ని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ సత్కరించారు. కరస్పాండెంట్ కార్యాలయంలో పూజ, సహాయకుడు సామీర్ లు యాత్ర విశేషాలను వివరించారు. సహచరుడు సామీర్ మాట్లాడారు.



మహారాష్ట్ర లోని పూణేకు చెందిన పూజా హెడ్వాల్ యోగ పై అవగాహన కల్పిస్తూ సైకిల్ పై వెయ్యి కిలోమీటర్ల జ్యోతిర్లింగాల యాత్ర కొనసాగిస్తుంది. యాత్రలో భాగంగ కందుకూరు అయ్యప్ప స్వామి ఆలయం వద్దకు శనివారం వచ్చింది. అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో పూజ హెడ్వాల్ ను ఘనంగా సన్మానించారు.

'ఇంటూరి' క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు నియోజకవర్గ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు, ప్రజలకు కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

చంద్రబాబునాయుడు పర్యటనపై సమీక్ష

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శనివారం కావలి రూరల్ మండలంలోని 63, 74 వైర్ ఇన్‌చార్జులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల రామయ్య, ఉప్పాల వెంకటేశ్వర్లు సారథ్యంలో సన్నాహక సదస్సు సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలు మాట్లాడుతూ 29వ తేదీ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కావలి పర్యటన సందర్భంగా చేయాల్సిన కార్యాచరణపై మాట్లాడారు. తదుపరి గ్రామాలవారీగా నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కావలిరూరల్ మండలంలోని అన్ని పంచాయతీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని చంద్రబాబు పర్యటనను దిగ్విజయం చేయడానికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.


మాట్లాడుతున్న బీద రవిచంద్ర

భూహక్కుతో భూ వివాదాలకు స్వస్తి


ప్రజాశక్తి-కొడవలూరు : జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకంతో భూవివాదాలకు స్వస్తి చెప్పినట్లేనని డిసిఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు స్పష్టం చేశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో 550 మంది రైతులకు జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద శనివారం పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అన్నదమ్ముల మధ్య ఇరుగు పొరుగు మధ్య ఎన్నో ఏళ్లుగా భూ వివాదాలు నెలకొని కోర్టుల చుట్టూ తిరగడం చూస్తూనే ఉన్నామన్నారు. ఈ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలన్న యోచనతోనే సిఎం జగన్మోహన్ రెడ్డి ఆధునిక పద్ధతిలో రీసర్వే చేయించి స్పష్టంగా పట్టాలివ్వడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి తలపెట్టిన ఈ పథకం రైతుల పాలిట కల్పతరువుగా మారిందన్నారు. రీసర్వేతో పట్టాలు పంపిణీ చేయడం వల్ల భవిష్యత్తులోనూ ఎలాంటి భూవివాదాలకు తావుండదని చెప్పారు. ఏ మండలంలో లేనివిధంగా మండలంలో 9 గ్రామాల్లో రీ సర్వే పంపిణీ చేశారు. ఆయుకు కృషి చేసిన రెవెన్యూ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ పి సుబ్రహ్మణ్యం, ఈ సర్వే డిప్యూటీ తహశీల్దార్ గున్నం మల్లికార్జున, ఆర్‌బి వాణిజ్య, రైతులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలు



ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట రైల్వే ఇంగ్లీష్ క్రీడా మైదానంలో క్రిస్మస్ ఫుట్‌బాల్ కప్ పోటీలను శనివారం నిర్వహించారు. ఇరానీ ఖాదర్ సుల్తాన్ అధ్యక్షతన ఫుట్‌బాల్ క్రీడా పోటీల్లో ఆరు జట్లు పాల్గొన్నాయి. ఎంపిటిసి మేకల శ్రీనివాసులు క్రీడాకారుల పరిచయం అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిట్రగుంట క్రీడలకు మంచి పేరు ఉందని, బిట్రగుంటకు మినీ ఇంగ్లాండ్ అని పిలుస్తారని, క్రీడలలో ఎంతోమంది రైల్వే ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయన్నారు. పోటీలలో విన్నర్సుగా విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన యువత, రన్నర్సుగా బిటిల్ ఇంగ్లాండ్ యువత గెలుపొందారు.

వైఎస్‌ఆర్ బీమా అందజేత



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం ఎర్రబల్లి గ్రామంలో వైఎస్ఆర్ బీమాదారుడు గాలి రామమూర్తి మృతికి ముందస్తు సాయంగా శనివారం మృతుడి కుమారునికి ఎంపిపి కేతా వేణుగోపాలరెడ్డి రూ.10వేలు అందజేశారని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలిపారు. శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, కారణాలను అడిగి తెలుసుకున్నారు. రామమూర్తి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి, తదుపరి వారి కుమారుడు గాలి రవీంద్రకు తక్షణ సహాయం అందజేసమని వారికి అందజేసే బీమా మొత్తం త్వరలో అందే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ హామీనిచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, పడకండ్ల సర్పంచ్ మాముడూరి నరసింహులు, కార్యదర్శి కృష్ణ, సంక్షేమ సహాయకులు హరి, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో చలిగాలులు

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా వాతావరణంలో పెను మార్పులు సంభవించడంతో విపరీతంగా చలిగాలులు వీస్తున్నాయి. వయోవృద్ధులు బయటకు రాలేక అల్లాడిపోయారు. వరుస విపత్తులతో మండల ప్రజానీకం ఆందోళన వ్యక్త పరుస్తున్నారు. గత 2 నెలల నుండి అనేక పరిణామాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ప్రజలు హడలుతున్నారు. తుపానుల ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో అన్నదాతలు విసుగు చెందిపోతున్నారు. గతంలో కురిసిన వర్షాలకు పనులు లేక ఎంతోమంది అర్ధాకలితో అవస్థలు చెందారని రాష్ట్ర ప్రభుత్వం చేయూతనివ్వడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబడుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో బీభత్సంగా వరదలు ముంచెత్తగా వ్యవసాయ రైతులు, లోతట్టు ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోగా వర్షం అంటేనే హడలుతున్నారు. వరుస విపత్తులతో ప్రజలు విసుగెత్తి పోగా మరలా చలిగాలులు వీస్తునడంతో ఈ దుస్థితి ఏమిటని ప్రజానీకం బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే అపారంగా పంట నష్టంతోపాటు నారుమడులు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో వాతావరణంలో చోటు చేసుకున్న పెనుమార్పులతో రైతన్నలు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. లోతట్టు ప్రాంతాలలో వరదనీరు పూర్తిగా తగ్గుముఖం పట్టిన తరుణంలో మరలా భారీ వర్షాలు ఏర్పడితే ఆ పరిస్థితి ఏమిటంటూ వ్యవసాయ రైతులు దిగాలు చెందుతున్నారు. చెరువులలో సమృద్ధిగా సాగునీరు ఉందని మళ్లీ అల్పపీడనంతో వర్షాలు కురిస్తే భారీగా నష్టపోతామని పలువురు రైతులు తెలియజేశారు.

గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండ బిట్ర గుంట గిరిజన కాలనీలో శనివారం కాంద్ర సతీష్ నాయుడు యువనేస్తం ద్వారా వంద గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్లోబల్ విద్యా సంస్థ అధినేత సాధనాల దామోదర్ నాయుడు చేతుల మీదగా నిరు పేద గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసి వారు మాట్లాడారు. అట్టడుగునున్న నిరుపేద గిరిజనులు చలికాలంలో చలిగాలులు ఎక్కువగా ఉన్న విషయాన్ని గుర్తించి ఈ సమయంలో వారికి కావాల్సిన దుప్పట్లను అందచేసి ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ విషయంలో కాంద్ర సతీష్‌నాయుడు పేద ప్రజలకు బాసటగ నిలిచి ఆదుకోవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నేత బాపట్ల వెంకటపతి, జయంపు కనకయ్య, పీట్ల ప్రత్యూష్, స్థానిక గిరిజన నేత జయంపు అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో



ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్లోని సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శనివారం కచ్చేరిమిట్ట నివాసులు జి.శాంతివర్ధన్-వినీల దంపతుల సహకారంతో ఫ్రీ క్రిస్మస్ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు వితరణ చేశారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.అజిత్‌బాబు, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, వృద్ధులు, కుట్టు శిక్షణ నెర్చుకుంటున్న మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజిత్‌బాబు మాట్లాడుతూ జి.సుధాకర్‌రావు-విజయలక్ష్మిల పేర్లపై ప్రీ క్రిస్మస్ సందర్భంగా వారి కుమారుడు-కోడలు పేరుపై పేదలకు దుప్పట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇద్దరు పేద మహిళలకు స్వయం జీవనోపాధి కోసం కుట్టు మిషన్లు కూడా అందజేసి మానవత్వం చాటుకున్నారని తెలిపారు.



ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న వైఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద శనివారం యునైటెడ్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో శనివారం సుమారు 100 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే పేద ప్రజలకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రేమను ఇతరులకు పంచడమే క్రిస్మస్ అర్థమని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు దైవ సేవకులు సామ్యూల్ ప్రభాకర్, ప్రసాద్ బాబు, రాజేష్, హెంద్రీ అమోస్, రమేష్, యునైటెడ్ క్రిస్టియన్ యూత్ సభ్యులు వినీత్ కుమార్, సురేష్, విజయ్ కుమార్, సుకుమార్, జాన్ వెస్లీ, ప్రతాప్, అశోక్ తదితరులున్నారు.

6న క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-అనంతసాగరం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమశిల ప్రాజెక్ట్ యూత్ ఆధ్వర్యంలో జనవరి 6న జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహకులు కోడి నాగశేషు, జంజం నారాయణ, ముత్తంశెట్టి కృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు, ఉదయగిరి, వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14, 15, 16 తేదీలలో గ్రామస్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ముగ్గుల పోటీలు ఉంటాయన్నారు. 2వ తేదీ లోపు తమ జట్టు పేరు నమోదు చేసుకో వాలని, క్రికెట్ ఆడేవారికి కార్యనిర్వాహకులే కిట్లు అందజేస్తామన్నారు. వివరాలకు 9705301421, 9014539336, 9491341370 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఆత్మకూరులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు సూచనలు మేరకు శనివారం మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చంద్రా వెంకట సుబ్బానాయుడు అతిథిగా పాల్గొని మాట్లాడారు. జగన్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు. టిడిపి పోరాటాలకు ప్రజలు అండగా ఉండాలని 92612 92612 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచల చౌదరి, గ్రామ సర్పంచ్ ఇప్పగుంట రాజేశ్వరమ్మ, గ్రామ టిడిపి నాయకులు ఇప్పగుంట పెంచలయ్య, మురగళ్ల గ్రామ సాగునీటి సంఘం అధ్యక్షుడు పచ్చా పెంచయ్య, గ్రామ వైస్ సర్పంచ్ కొమ్మి నారాయణ, కొమ్మి శ్రీనయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, కొమ్మి తిరుపతి, గడ్డం శ్రీను, గడ్డం నరేష్, కర్ణం లోకేష్, కర్ణం కార్తీక్, దొడ్ల కార్తీక్, దొడ్ల సుధాకర్, కర్ణం శీనయ్య, కర్ణం వెంకటేశ్వర్లు, ప్రతాప్ రెడ్డి, తక్కిలపాటి నరేష్, ధాన్యాసి ప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మురుగళ్లలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

ఆత్మకూరు మండలం మురుగళ్ల గ్రామంలో టిడిపి నాయకులు శనివారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ మండల అధ్యక్షులు సుంకర పెంచల చౌదరి, ప్రధాన కార్యదర్శి కేతా విజయభాస్కర్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పయ్యావుల మారుతి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వంలో పెరిగిన ధరల గురించి వివరించారు. 9261292612 నెంబర్‌కు ప్రతి ఇంటి నుంచి వారివారి ఫోన్ల ద్వారా మిస్డ్‌కాల్స్ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పిచ్చయ్య, కొల్లా శీనయ్య, దొడ్ల మాదవ్ గ్రామ యువకులు పచ్చా శ్రీకాంత్, యశ్వంత్, తేజ, హరిష్, చింటు, వాసు, ఉషా, శ్రీకాంత్, తదితరులున్నారు.

పెన్షన్ల తొలగింపు అన్యాయం : సిపిఎం

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు ప్రతినెలా ఇచ్చే పెన్షన్లకు కొంతమందిని అనర్హులుగా చూపిస్తూ పట్టణంలో ఒక్కొక్క సచివాలయం పరిధిలో 50 మందికి పైబడి పెన్షన్ దారులకు నోటీసులిచ్చి, పెన్షన్లు తొలగిస్తున్నారని, అలాంటి ప్రయత్నాలు ప్రభుత్వం మానుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. సచివాలయ నోటీసులు అందుకున్న వృద్ధులు పెన్షన్ వస్తుందో.. రాదో.. అని ఆందోళన చెందుతున్నారు. జగన్ ముఖ్యమంత్రి అయితే మంచి పరిపాలన వృద్ధులకు ప్రతినెలా పెన్షన్ అందుతుందని ఆశతో అందరూ ఓట్లు వేసి గెలిపించారన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత వృద్ధుల ఆశలపై నీళ్లు చల్లుతూ భూమి ఉందని, ఇల్లు ఉందని, కరెంటు బిల్లు ఎక్కువగా ఉందని, వాహనాలు ఉన్నాయని ఇలా రకరకాల సాకులు చూపిస్తూ పెన్షన్లను కూడా ఒక పథకం ప్రకారం తొలగించడం రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం చాలా దుర్మార్గమైన విషయమన్నారు. అర్హులను గుర్తించి ఇచ్చే పెన్షన్లు ఇప్పుడు ఇంత మంది అనర్హులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎడమ చేతితో ఇచ్చి కుడి చేతితో లాగేసుకుంటుందని ఇది చాలా అన్యాయమని తెలిపారు. పట్టణంలో వెయ్యి మందికి పైబడి నోటీసులు ఇచ్చే పరిస్థితి ఉందని ముఖ్యంగా ప్రధానమైన పండుగల సమయంలో ప్రభుత్వం ఇలా చేయడం శత్రుత్వాన్ని కలిగిస్తుందన్నారు. ఇలాంటి ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మానుకొని వృద్ధులందరికీ యథావిధిగా పెన్షన్లను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

క్రిస్మస్‌ను ఆనందంగా జరుపుకోవాలి



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరులకు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగను అందరూ ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. శాంతియుత జీవనం, శత్రువునైనా క్షమించే గుణం ప్రస్తుత సమాజానికి అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. మానవాళికి జీసస్ తనజీవితం ద్వారా ఇచ్చిన మహోన్నత సందేశాలని పాటించడంతో సమసమాజం సాధ్యపడుతుందన్నారు.

మైనార్టీల స్కాలర్‌షిప్ రద్దు తగదు

ప్రజాశక్తి-కొడవలూరు



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మౌలానా ఆజాద్ స్కాలర్షిప్‌లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం తగదని ఆవాజ్ బుచ్చి మండల కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్ విలేకరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బుచ్చిరెడ్డిపాళెం సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీలపై దాడుల్లో భాగంగా చదువుకు దూరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్షిప్ రద్దు చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో కింది తరగతుల విద్యార్థులకు స్కాలర్షిప్ రద్దు చేసే అవకాశం ఉందన్నారు. దీనిని మైనార్టీలందరూ కలిసికట్టుగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్ రద్దు ప్రకటనను విరమించుకోవాలని, లేకుంటే దశలవారీగా ఆందోళన చేస్తామన్నారు. ఆందోళనలో భాగంగా 26వ తేదీ సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో మండలంలోని మైనార్టీ సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అధ్యక్షులు షేక్ జానీబాషా, సహాయ కార్యదర్శి ఎస్‌కె బాబు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఆదాయానికి గండి

ప్రజాశక్తి-ఉదయగిరి


మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటస్వామి

పంచాయతీకి రూ.లక్షలు ఆదాయం వచ్చే చెట్లను రూ.5వేలకే అప్పజెప్పడం దుర్మార్గమని గన్నేపల్లి సర్పంచ్ నెల్లూరు వెంకటస్వామి నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గన్నేపల్లి పంచాయతీ పరిధిలోని చెట్లు తొలగింపునకు పంచాయతీ అనుమతులు సర్పంచ్ తీర్మానం లేకుండా ఇరిగేషన్ అధికారులు తక్కువ నగదుకు ప్రభుత్వంకు ఇటు పంచాయతీకి ఆదాయం చూపకుండా ఓ వ్యక్తికి టెండర్ ప్రకటన ఇవ్వకుండా రూ.5వేలకు అప్పగించడం బాధాకరమన్నారు. 2800 నుండి 3000 వరకు బొగ్గు నిర్వాహకులు కొనుగోలు చేస్తుంటే లక్షలు విలువ చేసే వాటిని ఐదు వేలకు అప్పగించడం చోచనీయంగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పంచాయతీ అభివృద్ధికి సహకరించి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని లేనిపక్షంలో గ్రామస్తులతో అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు షాజహాన్, ఆవుల రోశయ్య, గ్రామస్తులు దారపునేని మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా సంచులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి


గుడ్డ సంచులు పంపిణీ చేస్తున్న జెవివి నాయకులు

పట్టణంలోని రైతు బజార్ వద్ద కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎల్.గుణశేఖర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో గుణశేఖర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఉచిత గుడ్డ సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఇదే స్థలంలో జెవివి ఉచితంగా గుడ్డ సంచులు అందజేసినట్లు తెలియజేశారు. కావలి జెవివి పట్టణ శాఖ తరపున గుణశేఖర్ రెడ్డి కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అయితే ఈ సంచులు తీసుకున్న ప్రతి ఒక్కరూ కనీసం 10 పదిమందికి స్వచ్ఛమైన పర్యావరణ పట్ల అవగాహన కలుగజేసి, తమ సామాజిక బాధ్యతను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. రాబోయే తరాలకు ఈ తరం వారు అందించే కానుక "ఒక్క స్వచ్ఛమైన పర్యావరణం" మాత్రమే అని అన్నారు. అదేవిధంగా మళ్లీ కరోనా వైరస్ కొత్తరకం వేరియంట్ బి.ఎఫ్-7 విజృంభిస్తూ, ప్రపంచాన్ని వణి కిస్తున్నందున మళ్లీ ప్రజలందరూ మాస్కులు ధరించి, కోవిడ్-19 నిబంధనలను పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెవివి కావలి పట్టణ కమిటి కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు పాపిశెట్టి. జానకిరామ్ (జిల్లా కార్యదర్శి), ఆకుల.రమణయ్య (జిల్లా ట్రెజరర్), కందికట్టు.నారాయణ, సహాయ కార్యదర్శులు షేక్ ఖాదర్‌బాషా, శ్రీకర్ల.వెంకయ్య, కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, సిహెచ్.శారద, యుటిఎఫ్ నాయకులు బి.శ్రీదేవి, పొన్నగంటి. మాధవ, బ్రహ్మయ్య, ట్రస్ట్ సభ్యులు సంపత్ కుమారి, స్నేహలత, భారతి, జెవివి సభ్యులు కర్నాటి.సుబ్బారావు, గాదిరెడ్డి.మురళీకృష్ణ, దామిశెట్టి .సురేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని సిఎం

ప్రజాశక్తి-కావలి




మాట్లాడుతున్న అళహరి సుధాకర్

పరిపాలన చేయటం చేతకాక ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ పెళ్లిళ్లపై మాట్లాడటం సిగ్గుచేటు అని జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మును వెంకటసుబ్బయ్య విమర్శించారు. శనివారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎన్ని మూడు పెళ్లిళ్లు చేసుకున్నాడంటూ పదేపదే ప్రశ్నిస్తున్నాడని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డికి ముత్తాత రెండు పెళ్లిళ్లు, తాత రాజారెడ్డి రెండు పెళ్లిళ్లు, చెల్లెలు రెండు పెళ్లిళ్లు చేసుకున్న విషయంతెలియదా అని ప్రశ్నించారు. పార్టీలో తల్లికి, చెల్లికి న్యాయం చేయక తరిమేసిన ఆయన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించటం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికే జనసేన పార్టీ ప్రజల వైపు ఉండి అనేక సమస్యలపై పోరాడుతుందని, రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావటం ఖాయమన్నారు. సొంత డబ్బులతో ప్రజలకు సాయం చేసిన ఘనత పవన్‌కల్యాణ్‌కే దక్కిందన్నారు. రాబోయేరోజుల్లో కావలి నియోజకవర్గంలో కూడా జనవరి నెలలో పండగలు అయిపోయిన వెంటనే నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, గౌరవ అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జనసైనికులు చంటి, వెంకయ్య, లక్మణ్, ఖాలేషా, మదన్, బాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి - కావలి

రైతు పొలం, వారి ఆధార్‌కార్డులతో, రెవెన్యూ అధికారి సహకారంతో లింకు చేయించుకోవాలని, దానిని వెబ్‌ల్యాండ్‌లో లింకు అయినట్లు చూపించాలని, తహశీల్దారు డిజిటల్ సంతకం పూర్తి చేయించుకుని ఈకెవైసి చేయించుకోవాలని కావలి వ్యవసాయ సహాయ సంచాలకులు కన్నయ్య ప్రకటనలో తెలిపారు. 31వ తేదీలోగా ఈకెవైసి ప్రతి రైతు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. రైతు బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్‌తో అనుసంధానం ఎన్.పి.సి.ఐ యాక్టివేషన్ చేయించుకోవాలన్నారు. ఆధార్‌కార్డులో ఏవైనా సవరణలు చేయించిన రైతులు వారి పేరును గ్రామ వ్యవసాయ సహాయకులతో సరి చేయించుకోవాల న్నారు. ప్రతి రైతు ఇలా తమ వివరాలు సరి చేయించకుంటే జనవరిలో విడుదల చేసే పి.ఎం.కిసాన్ నిధులు రైతు బ్యాంక్ అకౌంట్‌కు జమకాదని తెలిపారు.



భౌతికకాయాన్ని సందర్శించిన టిడిపి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కంపసముద్రం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మల్లు రమణారెడ్డి మతికి శనివారం మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు, మాజీ ఎంపిపి పుట్టం బ్రహ్మానందరెడ్డి, మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, విజయ డెయిరీ డైరెక్టర్ తల చీరు సుబ్బరాయుడు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



చీరలు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలోని రామాపురం పంచాయ తీలో మాధవరపు నాగేంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ మాధవరపు నాగరాజు దాతృత్వంతో పంచాయతీ పరిధిలోని ఎస్‌సి కాలనీలలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని వందమంది మహిళలకు ట్రస్టు ద్వారా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు నూతన సంవత్సర క్యాలెండరు ను కూడా ఇంటింటికి ట్రస్టు సభ్యులతో పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతిఒక్కరూ మాధవరపు నాగేంద్ర మెమోరియల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని కొనియాడారు. గత ఐదు సంవత్సరాలుగా పంచాయతీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నాడని గ్రామస్తులు ఆయనను అభినందిస్తున్నారు. ఆరికొండ వెంకట రత్నం, శ్రీనివాసులు, చంద్రమౌళి, పాల్‌రాజ్, ఆగస్టీన్, మాలకొండయ్య, బుజ్జి,బాబ్జి తదితరులున్నారు.

సివిల్ సప్లయ్ విభాగంలో

అవినీతి కేసులో 'ఎసిబి' వేగం

ప్రజాశక్తి-నెల్లూరు

సివిల్ సప్లయి కార్యాలయంలో చోటు చేసుకున్న కోట్లాది రూపాయల అవినీతి కుంభకోణం కేసు దర్యాప్తులో అవినీతి నిరోధక శాఖ వేగవంతం చేసింది. ఎసిబి డిఎస్‌పి మోహన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 18 మందిని అరెస్టు చేయడంతోపాటు రూ.22 కోట్ల వరకు ఆస్తులను సీజ్ చేసింది. ఈ కేసులో విచారణ ఎంత వేగవంతంగా ఎసిబి ప్రారంభించిందో అంతే వేగంతో నగరంలో సివిల్ సప్లయి కార్యాలయంలో డిఎం హోదాలో పనిచేసి ప్రస్తుతం సూళ్లురుపేట ఆర్‌డిఒగా రోజ్‌మాండ్‌కు ఈ అవినీతిలో భాగం ఉందని సాక్ష్యాలు లభించడంతో ఎసిబి అధికారులు అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచారు. అవినీతి నిరోధకశాఖ అధికారులు ప్రభుత్వ అధికారిని అరెస్టు చేయడంతో ఈ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మిగిలిన అధికారుల గుండెల్లో గుబులు ప్రారంభమైంది. రిమాండ్‌లో ఉన్న రోజ్‌మాండ్‌ను విచారణ నిమిత్తం పోలీసులు రెండు రోజుల పాటు కస్టడీకి తీసుకున్నారు. సిపిఎస్ విధానం రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలని, ఎన్నికల సమయంలో వైసిపి నాయకులు చేసిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారీగా ప్రభుత్వానికి వ్యతిరేంగా నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో నగరంలో 5కె వాక్ పేరుతో ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నగరంలోని వ్యాపారాల కూడలి అయిన పప్పుల వీధి ప్రాంతంలో లోడింగ్, అన్‌లోడింగ్ చేసే ముఠా కార్మికుల న్యాయమైన కొర్కెలను యాజమాన్యం తీర్చాలని, వేతన రేట్లను సవరణ చేయాలంటూ సిఐటియు, ఎఐటియుసి సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో భారీ స్థాయిలో ప్రదర్శనలు నిర్వహించాయి. తుపాన్ కారణంగా జిల్లాలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వామపక్షాలు జిల్లా అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసింది. అంతే కాకుండా సివిల్ సప్లయి విభాగం రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశాయి. వేదాయపాళెం ప్రాంతంలోని చేనేత కార్యాలయానికి సంబంధించిన స్థలాన్ని వేర్వేరు రంగాలకు ప్రభుత్వం కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ చేనేత కార్మిక సంఘం నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ స్థలాన్ని చేనేత రంగం అభివృద్ధి కార్యక్ర మాలకు వినియోగించుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా నివారణకు సెబ్ అధికారులు, పోలీసు అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో గంజాయిని సీజ్ చేయడంతోపాటు విక్రయించే ముఠా సభ్యులను అరెస్టు చేశారు.

వీక్షణం


మాట్లాడుతున్న జనసేన నాయకులు

కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం శనివారం 41వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అనంతరాయని ఏని పంటవీధి ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరపున తన వంతు కృషి చేస్తానని నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ భరోసానిచ్చారు. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలున్నాయని, ముఖ్యంగా డ్రెయినేజీ సౌకర్యం, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సకల సౌకర్యాలతో ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేనకు ఓటు వేసి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వంశీ, చంద్ర, నాగరాజు, ఆనంద్, భాను, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

నలందలో 'ప్రీ క్రిస్మస్' సంబరాలు



ప్రజాశక్తి - కావలి

స్థానిక కో-ఆపరేటివ్ కాలనీలో నలంద కాన్సెప్ట్ స్కూల్‌లో శనివారం ఘనంగా ప్రీ క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. ఎస్‌టిబిసి చర్చి ఇంగ్లీష్ చాప్లిన్ రెవ.ఇ.జైపాల్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ ట్రీని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ఆటలు, పాటలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు యేసుక్రీస్తు, మేరీమాత, ఏంజిల్స్, గొర్రెల కాపర్లు వంటి వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. నలంద విద్యాసంస్థల డైరక్టర్ ఎమ్‌డి.వశీం మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో పండుగలపై, సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెరిగి, జాతి సమైక్యతకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని పలు క్రైస్తవ ప్రార్థనా మందిరాలలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సందడి వాతావరణం నెలకొంది. శనివారం పలు చర్చిలను శోభాయమానంగా ముస్తాబు చేసి విద్యుత్తు దీపాలతో అలంకరించారు. యేసు అభిషేక మినిస్ట్రీస్ చర్చి వద్ద వీధులలో జీసస్ క్రీస్తు, మరియమ్మ కటౌట్లను ఏర్పాటు చేసి వీధులలో లైటింగ్ వేశారు. నేడు క్రిస్మస్ సందర్భంగా ప్రార్థన మందిరాలలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు మత బోధకులు వివరించారు.